18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 4 ఫిబ్రవరి 2025 | పేజీలు 9

## అర్జీలకు పరిష్కారం చూపుతూ రీఓపెన్ లేకుండా చూడాలి

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 220 అర్జీలు**

**జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు గడువు లోపు నాణ్యతతో పరిష్కారం చూపుతూ , రీఓపెన్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీలు ఏర్పాటుతో వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీఓలు తాసిల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి అని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డీఆర్ఓ నరసింహులు, తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు...**

రెవెన్యూ -116, పంచాయతీరాజ్ -36, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ - 3, హౌసింగ్- 4, ఎస్సీ కార్పొరేషన్-1, సర్వే శాఖ-10, సివిల్ సప్లైస్-4, ఆర్టీసీ- 2, పోలీస్-11, విద్యుత్ శాఖ 4, మత్స్య శాఖ -1, అటవీ శాఖ-1 మాత శిశు సంక్షేమ శాఖ -1, మున్సిపల్ శాఖ- 6, రూరల్ డెవలప్మెంట్- 2, పశు సంవర్ధక శాఖ -2, ఎండోమెంట్- 2, పరిశ్రమల శాఖ- 1, విద్యాశాఖ-2, ఎక్సైజ్-2, టౌన్షిప్-1, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్-1, డీఆర్డీఏ పీడీ-4, సాంఘిక సంక్షేమ శాఖ- 1, వ్యవసాయ శాఖ- 1 వెరసి మొత్తం 220 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## రథ సప్తమికి సర్వం సిద్ధం

**సీసీ కెమెరాలతో నిరంతర నిఘా**

**మాడవీధుల్లో ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఈఓ, అదనపు ఈఓ**

**టీటీడీ కల్పించిన సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు**

**తిరుపతి బ్యూరో /తిరుమల, మేజర్‌న్యూస్:**

రథ సప్తమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయ మాడవీధుల్లో చేసిన ఏర్పాట్లను సోమవారం సాయంత్రం టీటీడీ ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి పరిశీలించారు. గ్యాలరీల్లో అన్నప్రసాదం పంపిణీ, తాగునీరు, మరుగు దొడ్లు, షెడ్లు వంటి సౌకర్యాలను తనిఖీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు, విజిలెన్స్ సమన్వయంతో మాడ వీధుల్లో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అనంతరం ఈఓ మీడియాతో మాట్లాడుతూ మంగళవారం రథసప్తమి పర్వ దినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. రేపు ఉదయం నుండి రాత్రి వరకు ఏడు వాహనాలపై స్వామివారు తిరుమాడ వీధుల్లో ఊరేగుతారన్నారు. రథ సప్తమి సందర్భంగా రెండు నుండి మూడు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. వేసవి తాపం కలగకుండా షెడ్లు ఏర్పాటు చేశామని, మాడ వీధుల్లో ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్న ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. రాత్రి చంద్రప్రభ వాహన సేవ వరకు అన్న ప్రసాదాలు పంపిణీ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రెండు రెట్లు అధిక భద్రత కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, ఇన్‌ఛార్జ్ సీవీఎస్వో మణికంఠ చందోలు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఎఫ్ఏ అండ్ సీఏఓ బాలాజీ, సీఈ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఆక్రమణలో నెర్రికాలువ




**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:**

సూళ్లూరుపేట, దొరవారిసత్రం, తడ, మండలాల్లోని రైతులకు సాగు నీరు అందించేందుకు దొరవారిసత్రం మండలం తనియా పంచాయతీ, కాళంగి నది నుండి చీలిన నెర్రి కాలువ దీని పొడవు 18కిలో మీటర్లు. ఈ కాలువ కింద దొరవారిసత్రం, మండల పరిదిలో తల్లంపాడు చెరువు, లింగం పాడుచెరువు, సూళ్లూరుపేట మండలంలో, పెద్దన్నగారి చెరువు, చిన్నన్న గారి చెరువు, కుంభయగారి

మిగతా 2లో

## నగరిలో ఘోర రోడ్డు ప్రమాదం

**నలుగురు అక్కడికక్కడే మృతి**

**పలువురి పరిస్థితి విషమం**

**అంబులెన్స్ ద్వారా హుటాహుటిన ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలింపు**

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నుంచి తిరుపతికి వెళుతున్న ప్రైవేటు బస్సును గుర్తు తెలియని లారీ ఢీ కొట్టడంతో నలుగురు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. మృతులు వడమాలపేట సీతారామాపురానికి చెందిన పార్థసారథి నాయుడు (62), రాజేంద్ర నాయుడు (60), తిరుపతికి చెందిన మణిగండ (8)తో పాటు సుమారు 60 సంవత్సరాల వయస్సు గల మరో గుర్తు తెలియని వ్యక్తి మరణించారు.



తమిళనాడుకు చెందిన చిన్నమలై (55) పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి : ఎస్పీ

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సంబంధిత పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం నగరంలోని స్థానిక ఏఆర్ పోలీసు భవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ప్రజల నుండి 37 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా, వాటిని సమర్థవంతంగా తీర్చాలంటూ, డీఎస్పీ అధికారులను ఆదేశించారు. బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్ సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఫిర్యాదులన్నింటిపై చట్టపరమైన విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా సమస్యలు పరిష్కరించాలంటూ స్పష్టం చేశారు.



# ఆక్రమణలో నెర్రికాలువ

(మొదటిపేజీ తరువాయి)

చెరువు, డేగల పాలెం చెరువు, కుదిరి, ఎర్ర బాలిం, సూళ్లూరు, కస్మారెడ్డి పాలిం, నా దండ్లవారి కండ్రిగ చెరువు, తడ మండలం, పల్లె పాలిం, తోపు కండ్రిగ,వాటించేడు. పాముల మిట్ట, కారిజాత, మొత్తం 17 చెరువులకు సాగు నీరు ఈ నెర్రి కాలువే రైతులకు దిక్కు, మొక్కు . అయితే ఈ కాలవ ఆక్రమణలకు గుర్తె కాలువ సన్నగిల్లింది. పట్టణంలో నివాస భూములు రేట్లు ఆకాశాన్ని అంటడంతో కొంత మంది భూ బకాసురులు జానడు. భూమి కొనుగోలు చేసి బారెడు నెర్రి కాలువను ఆక్రమించి ఇరు వైపులా పెద్ద పెద్ద భవనాలు నిర్మించు కొంటూ దర్జాగా అనుభవిస్తున్నారు. ఇంత జరుగు తున్నా సంబంధిత ఇరిగేషన్ అధికారులు ఈ కాలువ వైపు కననెత్తి చూడక పోవడం తో కబ్బా దారులకు అడ్డు, అరుపు లేకుండ పోతుంది. అంతే కాకుండ ఈ పంట కాలువ మరికి కాలువ అయి పోయింది. పట్టణ ప్రాంతంలో ఉన్న కాలువకు ఇరువైపుల ఉన్న నివాసాల నుంచి మురికి నీరు అంతా ఈ పంట కాలువలోకి వదిలేస్తున్నారు. గతంలో రైతులు ఆక్షణలపై పలు మార్లు దర్నా కూడ చేయడం జరిగింది. ఇక నైనా అధికారులు చొరవ తీసుకుని ఆక్షుణలో ఉన్న ఈ పంట కాలువను కాపాడుకోవాలని రైతులు కోరు వున్నారు.

## సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు ప్రగతి సేవా సంస్థలి ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో సోమ వారం తూపిలి నాగరాజ (నాగులు) జ్ఞాపకార్థం వర్ధంతి సందర్భంగా భార్య తూపిలి లక్ష్మి కుమారులు తూపిలి బలరాం, తూపిలికృష్ణ సహాయ సహకారాలతో వృద్ధులకు మంచి రుచికరమైన భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ తుపిలి బలరాం, కృష్ణ వాళ్ల నాన్న పేరు మీద ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని తూపిలి నాగరాజు ఆత్మకు శాంతి కలగాలని వారి ఆశీస్సులు కుటుంబ సభ్యులపై ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరరీ కాటూరి శ్రీనివాసులు, ప్రగతి కుటుంబ సభ్యులు వాకటి రామ్మోహన్రావు, తూపిలి యశ్వంత్, కె ఆర్ ఎం, రిటైర్డ్ ఎస్ఏ ప్రభాకర్, వాచ్ షాప్ రాము, పోతిరెడ్డి పెంచలయ్య, డిష్ నాగరాజు, గోల్డ్ షాప్ మల్లికార్జున, సంచు మునిప్రసాద్, కృష్ణారెడ్డి, నాగేంద్ర నిర్వహణ కళ్యాణి పాల్గొన్నారు.



## కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** అర్హులైన అభ్యర్థులు వివిధ కార్పొరేషన్ల రుణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బీసీ, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కులములకు 2024-25 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బి.సి. కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పోరేషన్లకు సంబంధించిన లబ్ధిదారులకు బిసి కార్పోరేషన్, చిత్తూరు వారి ద్వారా వివిధ పథకముల ద్వారా సబ్సిడీ మంజూరు చేయుటకు గాను, దరఖాస్తుదారులు ద్వారా ఏపీ ఓబి ఎంఎంఎస్ వారి పేరును ఆన్లైన్‌లో 30.01.2025 నుండి 07.02.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.యూనిట్ల విలువ,స్లాబ్ - 1లో 2 లక్షల రూపాయలకు రూ.75,000, స్లాబ్ -2లో 3లక్షల రూపాయలకు రూ.1,25,000, స్లాబ్-3లో 5 లక్షల రూపాయలకు 2,00,000 సబ్సిడీ వస్తుందన్నారు. ఈ లోన్ల కొరకు బిసిలందరూ దరఖాస్తు చేసుకొనవచ్చును. అలాగే ఇబిసి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, కమ్మ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, రెడ్డి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, ఆర్య వైశ్య కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, క్షత్రియ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, బ్రాహ్మణ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు .బీసీ కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ ఋణముల మంజూరుకు నియమ నిబంధనలు 21 నుండి 60 సం.ల మధ్య వయసు గలవారు అర్హులు.తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం మరియు ఆదార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి అని, ఒక కుటుంబం యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ది పొందుటకు అర్హులు అని తెలిపారు.

## పిల్లల చేత అక్షరాభ్యాసం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం ఉదయం వసంత పంచమి వేడుకలు సామూహిక అభిషేకాలు మహాగణపతి హోమం శ్రీ మహా సరస్వతి హోమం అక్షరాభ్యాసం శ్రీ జ్ఞానీ సరస్వతి దేవాలయం నందు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అక్షరాభ్యాసం నిర్వహించబడును. కావున భక్తులు అక్షరాభ్యాసం తమ పిల్లలకు చేయించదల్చినట్లయితే వచ్చి తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుకోవచ్చునని దేవస్థాన కమిటీ తెలియజేశారు.



# దొంగ ఓట్లు వేయించే ఘన చరిత్ర భూమనకే దక్కుతుంది

**నీతి మాలిన రాజకీయాలు చేసేది కరుణాకర్ రెడ్డి మాత్రమే**

**కూటమి ప్రభుత్వానికి అంతా మంచి జరుగుతుంది**

**తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా కూటమి అభ్యర్థి ఎన్నుకోబడతారు**

**తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక సోమవారం నాటకీయ పరిణామాలను అందరూ చూశారు కదా వైసీపీ కార్పొరేటర్లు 22 మంది మా కూటమికి మద్దతు పలికారు. మరో 6 మంది రేపు ఉదయం వస్తారు. మాకు మద్దతు పలుకుతారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లను వాళ్ళే కిడ్నాప్ చేయించుకొని కూటమి ప్రభుత్వంపై నింద మోపేందుకు వైసిపి ప్రయత్నిస్తొందని ఉదయం మిస్సయిన నలుగురు కార్పొరేటర్లు సురక్షితంగా ఉన్నామని వారే విజువల్స్ ద్వారా తెలిపారని సోమవారం ఉదయం జరిగిన గందరగోళం వల్ల మేము సురక్షిత ప్రాంతానికి వచ్చేశామని వారే చేబుతున్నారు. భూమన కరుణాకరరెడ్డి గతంలో ఎన్నో అరచాకాలు చేశారు. తిరుపతి ప్రజలం దరూ చూశారు. చిన్నపాటి డ్యీపూటి మేయర్ ఎన్నిక కోసం కరుణాకర రెడ్డి ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడ్డారు. గతంలో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అనేక అరాచ కాలకు పాల్పడ్డారు. దొంగ ఓటరు కార్డులు తయ్యారు చేయించారు బస్సుల్లో పక్క రాష్ట్రాల వ్యక్తులను తిరుపతికి తరలించి దొంగ ఓట్లు వేయించారు.

**మేము ఎలాంటి దౌర్జన్యాలకు, కిడ్నాప్లకు పాల్పడలేదు...**

నేడు జరగబోయే డ్యీపూటి మేయర్ ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరుగుతుంది. తన కోడుకు భూమన అభినయ్ రెడ్డి రాజకీయా భవిష్యత్తు కోసం ఇలాంటి నీచ రాజకీయాలకు కరుణాకరరెడ్డి పాల్పడ్డుతున్నారు

## రేస్ స్కూల్‌లో అక్షరాభ్యాసం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరం రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చింతవరంలో సామూహిక అక్ష రాభ్యాస కార్యక్ర మం వైభవంగా నిర్వహించారు. తదనుగుణంగా ఈ సంవత్సరం కూడా శ్రీ పంచమి మహాపర్వదినంన కూడా అక్షరాభ్యాస కార్యక్రమంను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య మాట్లాడుతూ నూతనముగా విద్యను అభ్యసించే బాల బాలికలకు ఈ అక్షరాభ్యాసము, వేదపండితుల ఆశీర్వచనం మరియు దైవానుగ్రహము ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుమ్మడి వెంకటసుబ్బయ్య, కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య, వేదపండి తులు, పిల్లలు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.



## నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో వసంతపంచమి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో వసంతపంచమి వేడుకలు సోమవారం నిర్వాహిం చారు. నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సరస్వతీ దేవిని భక్తి శ్రద్ధలతో పూజలు చేసి. తీర్థ ప్రసాదాలు స్వీకరించా రు. ఈ కార్యక్రమం లోపాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా. జెవి.భాస్కర్, వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు విద్యార్థులను బాగా చదవుకోవాలని ఆశీర్వదించారు.



## ఎన్‌టీఏ క్యాలండర్, డైరీలు ఆవిష్కరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్టిఏ) 2025 క్యాలెండర్‌లు, డైరీలు ఆవిష్కరణ కార్యక్రమం ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి చందనం రామయ్య ఆద్వర్యంలో జరిగింది. సోమవారం సాయంత్రం గంగవరం ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద ఏంఈఓలు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులుల చేతుల మీదుగా



ఆవిష్కరించడం జరిగింది. అనంతరం చందనం రామయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా మంచి సమాచారంతో రాష్ట్ర శాఖా తరపున ముద్రించిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ కేలండర్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ తరపున ప్రభుత్వానికి అనేక ఉపాధ్యాయుల సమస్యలు తెలుపడం తెలిసిందేనన్నారు.సమస్యలు పరిష్కరించుకోవడంలోనూ తమ ప్రత్యేకతలు చూపుతుందన్నారు.ఏం ఈఓలు మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ.ఆర్.కుమార్, గంగవరం మండల ప్రధాన కార్యదర్శి వై.గణేష్, మండల ఉప కార్యదర్శి సూర్య ప్రకాశ్,పలమనేరు మండల ఏన్‌టీఏ సభ్యులు వెంకటముని,రెడ్డి శేఖర్,మనోహర్,వడయార్,బైరెడ్డి పల్లి మండల ప్రధాన కార్యదర్శి బాలాజీ, ఏంఆర్సీ సిబ్బంది చంద్ర, రాజన్న పాల్గొన్నారు.

# నేలపట్టు పక్షుల అభయారణ్యం అభివృద్ధికి శ్రీసిటీ ఫౌండేషన్ విరాళం

**తడ (శ్రీసిటీ) మేజర్‌న్యూస్:** ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, శ్రీసిటీ ఫౌండేషన్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యతలో (సీఎస్ఆర్) భాగంగా అటవీ శాఖకు రూ.10లక్షల రూపా యలు విరాళమిచ్చింది. తిరుపతి జిల్లాలో వలస పక్షులకు కీలక ఆవాసమైన నేలపట్టు పక్షుల అభయారణ్యంలో మౌళిక సదుపాయాల కల్పన, సందర్శకుల వసతుల పెంపుకు ఈ విరాళం తోడ్పడనుంది. సోమవారం సూళ్లూరుపేట డీఎఫ్‌వో హారిక, ఇతర అటవీ అధికారుల సమక్షంలో శ్రీసిటీ ఫౌండేషన్ డైరెక్టర్ (సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి విరాళం చెక్కును తిరుపతి సర్కిల్ ఫారెస్ట్ కన్సర్వేటర్ సి.సెల్వంకు అందజేసారు. పర్యావరణ పరిరక్షణ పట్ల శ్రీసిటీ అంకితభావాన్ని ఉద్ఘాటించిన నిరీషా, ప్రకృతి పరిరక్షణకు శ్రీసిటీ కమ్యూనిటీ నుండి కోటి విరాళమివ్వాలన్న ప్రయత్నంలో భాగంగా నేడు రూ.10 లక్షలతో మొదటి అడుగు వేసినట్లు వ్యాఖ్యానించారు. జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంలో చురుగ్గా భాగస్వామ్యులు కావాలని ఇతర పరిశ్రమలను కోరుతున్నామన్నారు. పారిశ్రామిక ప్రగతి సుస్థిరతతో కలిసి సాగాలన్నారు. నేలపట్టు పక్షుల అభయారణ్యం కోసం చేస్తున్న ఈ సాయం, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పట్ల తమ నిబద్ధతకు సాక్ష్యంగా ఆమె పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో శ్రీసిటీ ఫౌండేషన్ నిరంతర మద్దతును ప్రశంసించిన సెల్వం, సీఎస్ఆర్‌లో భాగంగా విరాళం అందచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



## పరుశురామేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మాఘ మాసం మొదటి సోమవారం సందర్భంగా గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయంలో విశేషపూజలు నిర్వహించారు. స్వామికి అభిషేకం అనంతరం అలంకరణ జరిగింది. ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరిబాబు నాయుడు, ఈ ఓ రామచంద్ర రెడ్డి నేతృత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దూర ప్రాంత భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మాఘమాసం మొదటి సోమవారం సందర్భంగా స్వామి అమ్మవార్లను భక్తులను దర్శించుకున్నారు.

## నిరుపేద బాలిక విద్యాభ్యాసం కోసం ఆర్థిక సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని చిల్లకూరు మండలం వల్లిపేడు గ్రామానికి



చెందిన బత్తల నందిని విద్యాభ్యాసం కోసం ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆర్థిక సాయం అందచేశారు. సోమవారం ఉదయం పార్టీ కార్యాలయంలో అర్జీదారుల నుంచి దర ఖాస్తులు తీసుకుంటున్న సమయంలో నందిని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి సమస్య తీసుకుపోవడంతో ఆమె చదువు ఆటంకం కలగకుండా ఉండేందుకు అవసరమైన నగదుసాయం చేశారు. అదేవిధంగా వాకాడు మండలం తూపిలి పాళెం గ్రామానికి చెందిన దివ్యాంగ బాలుడికి కూడ ఆర్థిక సాయం అందచేశారు. ఇదే సమయంలో ఆ బాలుడికి దివ్యాంగ పింఛన్ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తన కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఆ బాలుడి తల్లికి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో భర్త చనిపోవడంతో వితంతు పింఛను అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** సరస్వతి మాత జన్మదినం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని స్థానిక బైరాగి పట్టెడలోని వీక్ష దిస్కూల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. వసంతపంచమిని పురస్కరించుకొని పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటిగా పండితుల చేత గణపతి పూజ హెూమం నిర్వహించి, తదనంతరం వేదపండితుల చేతుల మీదుగా పిల్లలందరికీ అక్షరాభ్యాసం చేయించారు. 50 మందికి పైగా పిల్లలు ఈ కార్యక్రమంలో అక్షరాభ్యాసం చేయించుకోవడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో వసంత పంచమి నాడు మూడు సంవత్సరములు దాటిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విమల రెడ్డి, అపుస్మా లీడర్లు, డిజి రఘు నారాయణరావు, అన్నమయ్య డిస్ట్రిక్ట్ బిసి జనరల్ సెక్రటరి అనగాని రెడ్డెప్ప, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



## సదాశివేశ్వర స్వామి ఆలయానికి తిరుచి వితరణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన



శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయానికి దేవేంద్రన్ లలిత, శ్రీధర్ వారి కుటుంబ సభ్యులు ఆలయానికి తిరుచ్చి వితరణగా ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్ ఆయనకు అందజేశారు. అనంతరం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పురస్కరించుకొని బుక్లెట్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాబు రెడ్డి, బాబు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై ఎద్దల హర్షం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి నిమ్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేటాయింపు పై పెద్దల నరేంద్ర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో 3.0 ప్రభుత్వంలో రెండవసారి ప్రజారంజకమైన వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారని, ఇది మంత్రి ప్రవేశపెట్టిన 8వ బడ్జెట్ అని తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి ధ్యేయంగా ఈ బడ్జెట్ నిదర్శనం అన్నారు. దేశంలో మహిళలు యువకులు, రైతులు, పేదలు అనే నాలుగు వర్గాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా రూపొందించి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో 2047కి ప్రపంచంలో అతిపెద్ద దేశంగా అవతరించే భారత్‌గా నిర్మించే బడ్జెట్‌గా ఉందన్నారు. ఈ బడ్జెట్ ఎన్డీఏ కూటమితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తుగా బడ్జెట్ ఉందన్నారు. పోలవరం నిర్మాణం కోసం, రాజధాని నగరం,అమరావతి, రైల్వేలు, జాతీయ రహదారులు, విశాఖ స్టీల్ ప్లాంట్, ఎయిర్పోర్టు పునరుద్ధరణ మొదలైన అంశాలు దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆశాజనకమైన బడ్జెట్‌గా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు మంచిది కాదన్నారు. ప్రజాజనకమైన బడ్జెట్ను రూపొందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు ఆయన అభినందనలు తెలిపారు.



## యోగాలో గిన్నిస్ రికార్డ్ సాధించిన వసంతలక్ష్మికి సన్మానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** యోగాసనాలలోగిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన వెంకటగిరి యువతి వసంతలక్ష్మిని పాశిం సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం ఉదయం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో యోగ-సమ కోణాసనంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన సిహెచ్ వసంతలక్ష్మిని, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్, సతీమణి సంధ్యారాణి , పెన్వర్ ప్రోడక్ట్ లిమిటెడ్ డైరెక్టర్ గంటా మధు కృష్ణ, గాయత్రిలు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగాలో గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం అభినందనీయమని, ఈమెను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యోగా ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్‌ను అభివృద్ధి చేస్తున్నారని, ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, గుండాల భారతి, కోడిపర్తి కల్పన, దాసరి శైలజ, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర భారతిలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు రెండవ పట్టణ పరిధిలో ఉన్న శ్రీ స్వర్ణాంధ్ర భారతిఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ నవకోటి నాయుడు ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం మాఘమాస మొదటి సోమవారం, చదువుల తల్లి సరస్వతిదేవి జన్మదినమైన వసంత పంచమి సందర్బంగా శ్రీస్వర్ణాంధ్ర భారతి ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల నందు చిన్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో, వేదపండితులు దీవి శ్రీనివాస దీక్షితులు సరస్వతిదేవి అమ్మవారిని ఉపాసన చేసి, ఆ తల్లి ఆశీస్సులతో చిన్న పిల్లల అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పాఠశాల కరెస్పాండంట్ నవకోటి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనేకమంది తల్లితండ్రులు తమ పిల్లల చేత వరి ధాన్యంలో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పిల్లలకు పలక, బలపం, పుస్తకం, పెన్సిల్ మొదలైనవి బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డీన్ సునీల్ రాజ్, అకాడమిక్ కో- ఆర్డినేటర్ హరికృష్ణ, ప్రైమరీ ఇన్-చార్జ్ సింధు, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, వారి తలిదండ్రులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం ద్వారా ఫిష్ పాండ్‌ల తవ్వకం

### గ్రామపంచాయతీలు ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు

### డ్వామా పథక సంచాలకులు సి.వి శ్రీనివాస్ ప్రసాద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం అమూదూరు పంచాయతీలో ఉపాధి హామీ పథకం కూలీల ద్వారా ఫిష్ పాండ్ తవ్వకం పనిని డ్వామా పథక సంచాలకులు సివి శ్రీనివాస్‌ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ఫిష్ పాండ్‌ను చెరువుల్లో తవ్వడం వలన గ్రామ పంచాయతీలు వేలం ద్వారా చెరువులను చేపల పెంపకంనకు లీజుకు ఇచ్చినప్పుడు లీజుదారుడు చిన్న చేపలను ఫిష్ పాండ్‌లో వదిలి పెంచడం వలన మేత ఖర్చులు తగ్గుతాయని, అదేవిధంగా చెరువులో కొంత విస్తీర్ణంలో ఈ ఫిష్ పాండ్ ఉండడం వలన చిన్న చేపలకు రక్షణ ఉండి చేపల ఎదుగుదల తొందరగా జరిగిన తరువాత ఈ ఫిష్ పాండ్ నుండి చెరువులోనికి చేపలను వదులుకొనటం వలన అధిక చేపల దిగుబడి రావడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. అనంతరం మల్లంపల్లిలో నిర్మించిన కాటిల్ షెల్టర్‌ను పరిశీలించి పశువులుకు ఈ కాటిల్ షెల్టర్నిర్మాణం వల్లన సురక్షితమైన వసతితో పాటు, మేత వృథాను నివారించవచ్చునని, నీటి తోట్టే నిర్మాణం వల్లన సురక్షితమైన తాగునీరు పశువులుకు లభించునని అధిక పాల దిగుబడికి వీలు కలుగుతుందని, ఉపాధి హామీ పథకం ద్వారా ఫాడర్, పశువుల పచ్చిగడ్డి పెంచుకుంటే ఉపాధి హామీ పథకం ద్వారా వేతనం రూపంలో, మెటీరియల్ రూపంలో ప్రయోజనం కలుగుతుందని గ్రామాలలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌ని గాని, వెటర్నరీ అసిస్టెంట్‌ను గాని సంప్రదిస్తే వర్క్ శాంక్షన్ వివరాలు తెలియజేస్తారన్నారు. రాజల పాళ్యంలో నిర్మించిన సిమెంట్ రోడ్డును పరిశీలించి, శాంక్షన్ తీసుకొని ఇంకా పనులు మొదలుపెట్టని సిమెంట్ రోడ్డులూ వెంటనే పనులు మొదలుపెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమాధికారులు డి.సి చంద్రశేఖర్ రాజు, అవిలాల దేవరి, జూనియర్ ఇంజనీర్ పాంజాడ బాలాజీరావు, టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్, బీఫ్‌టి వేంకటాద్రి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## గూడలి వద్ద పైవంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోండి

**గూడూరు, మేజర్‌న్యూస్:**

కోట మండలంలోని గూడలి వద్ద ఉన్న స్వర్ణముఖి నదిపై వంతెన నిర్మించాలనీ జనసేన పార్టీ నాయకులు తీగల చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌ను కలసిన జనసేన నాయకులు ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కూటమి ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను కోరారు. గూడలి సమీపంలోని రుద్రవరం గ్రామంలోని విద్యార్థులు దగ్గరలో ఉన్న మెట్టు గ్రామంలోని పాఠశాలకు వెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో స్వర్ణముఖి నదిలోని ఏటి నుంచి నడిచి వెళ్తున్నారు. ఏటిలో నీరు ఉన్నపుడు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లేందుకు ఆ ఏరు దాటిస్తు ప్రమాదకరమైన పరిస్థితుల్లో వెళ్తున్నారని ఆ ప్రాంతాల్లో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనీ కోరారు. అలాగే చిట్టమూరు మండలం మల్లాం గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో ఇప్పటివరకు ప్లే గ్రౌండ్ లేకపోవడం వల్ల యువత, విద్యార్థులు క్రీడల్లో వెనకబడిపోతున్నారని పాఠశాల పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని పాఠశాలకు కేటాయించాలని కోరారు. అలాగే మల్లాం హస్పిటల్ కూడా అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే పట్టణంలో నెలకొన్న పలు సమస్యాలను పరిష్కరించాలని వినతిపత్రం అందచేశారు. పట్టణం నుంచి జాతీయ రహదారికి అనుసంధానంగా పంబలేరుపై నిర్మిస్తున్న వంతెన పనులు అసంపూర్తిగా మిగిలిపోయి ఉన్నాయని వాటి పై దృష్టి సారించి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. అందుకు స్పందించిన ఎంఎల్ఏ సునీల్ కుమార్ అధికారులకు ప్రతిపాదనలు పంపి ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రతి పని చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గూడూరు నియోజకవర్గం పీఓసీ కె.మోహన్, సాయి, సనత్ చిట్టమూరు నాయకులు రాజా, శంకర్, చిల్లకూరు నాయకులు కార్తీక్, రమేష్, మనీ పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్‌కు వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

## - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి,అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ–ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిఈఓని కలిసిన బిటిఎ జిల్లా శాఖ

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** బిటిఏ తిరుపతి జిల్లా శాఖ నాయకులు తిరుపతి జిల్లా డీఈఓని సోమవారం కలిసి ప్రస్తుతం జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ రిఆర్గ్నేషన్ మీద వినతి పత్రం పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి టి ఏ జాతీయ నాయకులు గుండ్లపల్లి ఆంజనేయులు , రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పేర్నాటి రామకృష్ణ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎంవి శేషయ్య , తిరుపతి జిల్లా అధ్యక్షులు తేనెబండ్ల విశ్వనాథ్, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి జే వెంకట్రావు , తిరుపతి జిల్లా ట్రెజరర్ పున్నాకు. వెంకటయ్య, తిరుపతి జిల్లా టెక్నికల్ అడ్వైజర్ గుంపర్ల సుబ్రహ్మణ్యం, పాకాల మండల అధ్యక్షులు జ్యోతి, పాకాల మండల ప్రధాన కార్యదర్శి గణేష్ , మండల నాయకులు సతీష్, రిటైర్డ్ టీచర్ చలపతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 52 ఫిర్యాదులు : ఏఎస్పీ నాగభూషణం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ నాగభూషణం, డీఎస్పీ శ్యాంసుందర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు ప్రజల నుండి 52 ఫిర్యాదులు వచ్చాయని వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కార మార్గం చూపవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు.వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తాము. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చును. ఆ ఫిర్యాదులను లిమీకోసం – ప్రజా సమస్య పరిష్కార వేదికలి ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుంది.



# కాణిపాకం ఆలయంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం





**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో కళ్యాణ వేదిక వద్ద సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు తో అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక అక్షర భ్యాసం నిర్వహించారు.500 మందికి అక్షర భ్యాసం టికెట్లు విక్రయించారు. దీంతో ఆలయంలో విద్యార్థిని విద్యార్థులుతో కిటకిటలాడింది. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ ముఖ్య ఆతిధిగా పాల్గొని పూతలపట్టు నియోజకవర్గం లోని ఐదు మండలాలు లోని 10 వతరగతి చదువుతున్న సుమారు 2500 మంది విద్యార్థిని,విద్యార్థులకు, ఎమ్మెల్యే చేతులు మీదగా పెన్నులు, ప్యాడ్లు,కంకణాలు,పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోఆలయ ఈవో కె.పెంచల కిషోర్ ,ఆలయ ఎఈఓ రవీంద్రబాబు,హరిమాధవ రెడ్డి,సూపర్ డెంట్లు వాసు,కోదండపాణి,పూతలపట్టు నియోజక వర్గం లోని పూతలపట్టు,ఐరాల,బంగారు పాళ్యం ,యాదమరి, తవణంపల్లి తదితర మండలాల విద్యాశాఖ అధికారులు పలువురు విద్యార్థులు ,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి రాజా గోపురం బాధితులకు నష్టపరిహారం చెల్లింపు

## - ఈవో పీ బాపిరెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం గోపురం బాధితులకు సోమవారం నష్టపరిహారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి చెల్లించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం రాజ గాలిగోపురం బాధితులకు సుమారు 13 సంవత్సరాలు తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్. దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. సూచనల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తీశ్వర స్వామి పరిపాలన భవనంలో రాజగాలి గోపురం బాధితులు ఆర్.ఎన్ మాల. వి.సుశీలమ్మ బాధితులకు నష్ట పరిహారాన్ని దేవస్థానం కార్యనిర్వణాధికారి టి.బాపిరెడ్డి చెక్కులను అందజేశారు.

# రామచంద్రారెడ్డి ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదు : మాజీ ఎంపీ రెడ్డప్ప

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమవారం మాజీ ఎంపీ రెడ్డప్పమాట్లాడుతూ సోమలలో జనంలోకి జనసేన బహిరంగ సభలో ఆదివారం నాగబాబు రామచంద్ర రెడ్డిపై చాలా అవస్తవాలు మాట్లాడారని ఈ మాటలకు జిల్లాలో ప్రజలు ఆయన అభిమానులు చాలా బాధపడుతున్నారన్నారు ఆయన మాట్లాడుతూ అడవి దొంగ రెండు లక్షల కోట్లు హైదరాబాదులో ఒక లక్ష కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని సొంత లాభాలకు వాడుకున్నారని భూములు విషయంలో కూడా చాలా ఆక్రమణలకు పాల్పడ్డారని మిథున్ రెడ్డి నాసిరకం మద్యాన్ని తయారుచేసి దానిలోను లబ్ధి పొందాడని నోటికి ఏది వస్తే అది మాట్లాడారన్నారు ఈ జిల్లాలో పుట్టి పెరిగిన రాష్ట్ర మంత్రి చంద్రబాబు నాయుడుకు రామచంద్రారెడ్డి గూర్చి తెలియదా అతను అక్రమంగా సంపాదించలేదని ఆయన అడవి భూములు ఆక్రమించారని మాట్లాడారు ఆయనకు పట్టా భూమి ఉన్నాయని పత్రాలు కూడా చూపిస్తున్నామన్నారు ఇప్పుడు రాష్ట్రంలో మిథున రెడ్డిని రామచంద్ర ని టార్గెట్ చేసి జైలుకు పంపాలని ప్రయత్నాలు చేస్తున్నారని దానికి ప్రజానీకం కోర్టులు ఉన్నాయి ప్రజానీకం ముందు కోర్టులు ముందు ఎంత నాయకుడైనా తలవంచాల్సిందేనన్నారు నేను మళ్ళీ చెబుతున్నాను రామచంద్రారెడ్డి ఏ తప్పు చేయలేదు ఈ ప్రభుత్వం ఎంతో కాలం ఉండదు ఈ కూటం ప్రభుత్వం కూలిపోతుంది నాగబాబు మాట్లాడిన మాటలను మేము ఖండిస్తున్నాం ఎవరో చెప్పిన మాటలు విని మాట్లాడటం పద్ధతి కాదని మీకు మీ కూటం ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని కచ్చితంగా ఈ ప్రభుత్వం కూలిపోతుందని మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతాడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భాస్కర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష తదితరులు పాల్గొన్నారు.



# నగరి ఘోర రోడ్డు ప్రమాదం ఎంపీ దగ్గుమళ్ళ దిగ్భ్రాంతి

## - మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఎంపీ

## - క్షతగాత్రులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని అధికారులకు సూచించిన ఎంపీ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన చిత్తూరు జిల్లా, నగరి మండలం, రామాపురం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన ఆయన.., నగరి నియోజకవర్గంలో జరిగిన ఘోర రోడ్డుప్రమాద ఘటన పై స్పందించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని అధికారులకు సూచించారు. దురదృష్టవశాత్తు జరిగిన ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. నగరి నియోజకవర్గంలో జరిగిన రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందన్న ఎంపీ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

## కోరం లేనందున వాయిదా పడ్డ డిప్యూటీ మేయర్ ఎన్నిక

### - నేడు నిర్వహించ నున్న ఎన్నికల ప్రత్యేక సమావేశం

### - జేసి మరియు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి శుభం బన్సల్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్ని కల ప్రత్యేక సమావేశం నిబంధనల మేరకు కోరం లేనందున వాయిదా పడిన నేపథ్యం లో నేడు సదరు ఎన్నికల ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు జేసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి శుభం బన్సల్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రత్యేక సమావేశం నిర్వహించగా నిబంధనల మేరకు కోరం లేనందున నేటికి వాయిదా వేయడం జరిగిందనీ, సదరు ప్రత్యేక సమావేశం నేటి ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత కౌన్సిలర్లు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉదయం 11 గం.ల కంటే ముందుగా సెనేట్ హాల్ నందు హాజరు కావాలని, సెల్ ఫోన్లు అనుమతి లేదని, రిలేటివ్స్ కు అనుమతి లేదని, ఐడి కార్డు తప్పనిసరిగా తీసుకుని రావలసి ఉంటుందని జెసి, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.



## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఈ నెల ఫిబ్రవరి 10న నిర్వహించ నున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని, పిల్లలలో రక్తహీనత తగ్గించి, విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, వారి విద్యా పనితీరును మెరుగుపరచడం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జాతీయ నులిపురుగుల దినోత్సవం (NDD) ఈ నెల 10వ తేదీ నిర్వహించనున్నారని, 17న మాప్-అప్ డే నిర్వహణ ఉంటుందని, ఈ కార్యక్రమంలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ 400 mg టాబ్లెట్ అందించను న్నామని తెలిపారు. నులిపురుగుల నివారణ ద్వారా రక్తహీనత తగ్గించి, విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, వారి విద్యా పనితీరును మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. స్కూల్స్, అంగ న్వాడీలు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో 100% నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్ని శాఖల



అధికారులకు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి విద్య, ఐసిడిఎస్, మున్సిపల్, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖల అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, ఆశా, అన్మలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్య కర్తలు పూర్తిస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బాల కృష్ణ నాయక్, డా. హారిత, పీఓ - ఆర్బీఎస్‌కే డా. పద్మావతి, మెడికల్ ఆఫీసర్ డా.అభిజ్ఞ, డీఈఐసీ మేనేజర్ డా.గుణశేఖర్, లైన్ డిపార్ట్ మెంట్ అధికారి, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవిందునికి అరుదైన విరాళం

# కానుకగా ఆదా చేసిన ప్రతి పైసా వెంకన్నకు

### - ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్‌కు రూ.50 లక్షల విరాళం

### - దాత మోహనను అభినందించిన టీటీడీ అదనపు ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఏడుకొండల్లో కొలువైన వెంకన్నకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఉన్నారు. వారు టీటీడీకి చెందిన వివిధ ట్రస్టులు, పథకాలకు విరాళాలు ఇస్తారు. అలాగే పేదల కోసం టీటీడీ నిర్వహించే దాతృత్వ కార్యకలాపాలల్లోనూ భాగస్వాములుగా ఉంటారు. అయితే సోమవారం శ్రీవారికి అందిన విరాళం చాలా అరుదైనదిగా నిలిచి పోయింది. భారత్ సహా పలు దేశాల్లో విపత్తు అధికారిగా సేవలు అందించిన ఓ మహిళ, తన జీవితంలో ఆదా చేసిన ప్రతి పైసాను వెంకన్నకు కానుకగా సమర్పించారు. టీటీడీ విద్యా సంస్థల్లో చదువు తున్న అనాథ, పేద పిల్లల సంక్షేమం కోసం ఈ విరాళాన్ని వినియోగిం చనున్నారు. రేణిగుంటకు చెందిన సి.మోహన భారతదేశంతో పాటు కాసావో, అల్బేనియా, యెమెన్, సౌదీ అరేబియాలలో అభివృద్ధి - విపత్తు నిర్వహణ రంగాలలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఉద్యోగరీత్యా ఆమె ఎక్కడ పనిచేస్తున్నా, గోవిందుని నామస్మరణను మాత్రం మర్చిపోలేదు. అంతేకాదు, తన వృత్తిజీవితంలో ఆదా చేసిన ప్రతి రూపాయిని శ్రీవారికి కానుకగా ఇవ్వాలని నిర్ణయించారు. ఆ విధంగా ఆదా చేసిన రూ.50 లక్షలను టీటీడీకి చెందిన శ్రీ వెంకటేశ్వర సర్వ శ్రేయాస్(ఎస్వీ బాలమందిర్) ట్రస్ట్‌కు ఇచ్చారు. ఆ మొత్తాన్ని డీడీ రూపంలో తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో



సిహెచ్.వెంకయ్య చౌదరికి అప్పగించారు. ఆమె దాతృత్వాన్ని వెంకయ్య చౌదరి కొనియాడారు. మూడున్నర దశాబ్దాలకుపైగా తన వృత్తి జీవితంలో సంపాదించిన ధనాన్ని, గోవిందుడి కృపతో అనాథలు, పేదలకు ఉపయోగపడాలనే ఆమె నిర్ణయం ప్రశంసనీయమని అన్నారు. సునామీ విధ్వంసం సమయంలో శ్రీమతి మోహన ధైర్యసాహసాలతో తన సేవలు అందించారు. 1982-94 మధ్య పలు దేశాలలో అనేక భూకంపాలు, తుఫానులు కలిగించిన కష్టాల్లో కూడా ఐక్యరాజ్యసమితి, అమెరికా, బ్రిటిష్ ఛారిటీలతో కలిసి పనిచేసి ప్రజలకు తన వంతు సాయం అందించారు. ఇప్పుడు కూడా శ్రీవారి ద్వారా పేద ప్రజలకు తన సంపాదన ఉపయోగపడాలని భావించి, అరుదైన విరాళాన్ని అందించారు.

## అన్నదానం, నడక దారిలో టీటీడీ ఈఓ ఆకస్మిక తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** అలిపిరి నడక మార్గంలోని మోకాలి మిట్ట వద్ద సోమ వారం టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.నడక మార్గంలోని మరుగుదొడ్లను పరిశీలించి అక్కడున్న సిబ్బందిని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అంబులెన్స్ సర్వీసును పరిశీలించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. అనంతరం తిరుమలకు వస్తున్న భక్తులతో మాట్లాడి నడకదారిలో టీటీడీ ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అభిప్రాయాలు సేకరించారు. అనంతరం తిరుమలలోని వెంగబాంబ అన్న ప్రసా దాన్ని పరిశీలించారు భక్తులను అడిగి విషయాలు తెలుసుకున్నారు.





## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ఐదు ఫిర్యాదులు : కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” కార్యక్రమంలో ఐదు వినతులు అందినట్లు నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ తెలిపారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో పింఛను -2, ఇంజనీరింగ్-1 టౌన్ ప్లానింగ్ -1, మెప్మా -1 చొప్పున మొత్తం ఐదు వినతులు అందాయి. వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి అందే వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, ఏసీపీ నాగేంద్ర ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఎమ్మెల్యే గురజాల

### - చిత్తూరులో హంగ్రీ బర్డ్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మారుతున్న కాలానికనుగుణంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సూచించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఉదయం స్థానిక పలమనేరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన “ హంగ్రీ బర్డ్ రెస్టారెంట్ “ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం అనేక మంది ప్రజలు త మ దైనందిత జీవితంలో ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తున్నారని తెలి పారు. ఇది మంచి పద్ధతి కాద న్నారు. ముఖ్యంగా మనం తినే ఆహారం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు పా టించాలని పేర్కొన్నారు. మంచి





నాణ్యత కలిగిన పౌష్టికాహారాన్ని తీసుకుంటే వ్యాధులకు గురి కాకుండా ఆరోగ్యంగా జీవిస్తారని సూచించారు. బెంగళూరు, చెన్నై వంటి మహానగరాల తరహాలో చిత్తూరు నగరంలో అన్ని హంగులతో హంగ్రీ బర్డ్ రెస్టారెంట్ ను ఏర్పాటు చేసిన రెస్టారెంట్ నిర్వాహకులను ఎమ్మెల్యే ఆ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ ఆముద, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ వసంత్ కుమార్, జనసేన పార్టీ నేత దయారాం, రెస్టారెంట్ నిర్వాహకులు రాఘవ, దీపు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ టిడ్కో ఇళ్లు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని న్యూ ఎన్టీఆర్ నగర్ టిట్కో ఇండ్లు లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిట్కో హౌస్ కార్పొరేషన్ చైర్మన్ వేముల పాటి అజయ్ కుమార్ విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో గౌరవనీయులు కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి దాదాపు 7 వేల ఇండ్లను శ్రీకాళహస్తి పట్టణానికి మంజూరు చేస్తూ పట్టణంలో ఒక్కరు కూడా పూరి గుడిసెలో ఉండకూడదని ప్రతి ఒక్కరూ మంచి ఇంటిలో ఉండాలని ప్రయత్నించి దాదాపు ఫేస్ వన్ లో 2619 ఇండ్లను నిర్మించి లబ్ధిదారులకు మంజూరు చేశాడని. ఆ ఇండ్ల నందు మౌలిక వసతులు కల్పించే క్రమంలో ప్రభుత్వాలు మారటంతో లబ్ధిదారులకు ఇవ్వలేకపోయామని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం టి ట్కో ఇళ్లను నిర్వీర్యం చేసిందని గోడలకు వాళ్ల పార్టీ రంగులు వేయడం కోసం వేల కోట్లు ఖర్చు చేసిందని ఆ డబ్బులతో మౌలిక వసతులు కల్పించినట్లయితే ఎంతో మంది బీదవారు ఈ ఇండ్లలో ఉండే వారిని మరి ఇప్పుడు మంచి కూటమి ప్రభుత్వం వచ్చిందని. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ టిట్కో ఇండ్లను పరిశీలించి తొందర్లో లబ్ధిదారులకు అందరికీ ఇల్లు ఇచ్చే ఏర్పాటు చేస్తానని తెలియజేసినారని. ఎన్నికల ముందు వారికి మాట ఇవ్వడంతో ఈరోజు అది రూపు దాల్చుకుంటుందని బ్యాంకు వారు మీపై ఒత్తిడి తెచ్చి డబ్బులు కట్టమన్నట్లయితే కట్టవద్దని త్వరలో ప్రతి ఒక్కరికి ఇళ్లను ఇస్తామని తెలియజేశారని తెలియజేశారు. ఈ సందర్భంగా కిట్కో కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎవ్వరికి కూడా ఒక్క ఇల్లు ఇవ్వలేదని ఈ మంచి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొందరలో ఇల్లు ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిజెపి నాయకులు, జనసేన నాయకులు కోట వినుత చంద్రబాబు. శ్రీకాళహస్తి పట్టణం లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే డిఐ మ్యాక్స్ థియేటర్, పార్టీ జోన్స్ ప్రారంభం



**చిత్తూరుసిటీ, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక మురుకంబట్టులో నూతనంగా ఏర్పాటు చేసిన డిఐ మ్యాక్స్ థియేటర్ అండ్ పార్టీ జోన్స్ లను ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానగరాల తరహాలో చిత్తూరు వంటి నగరంలో డిఐ మ్యాక్స్ థియేటర్ తో పాటు, పార్టీ జోన్లను ఏర్పాటు చేయడం శుభ పరిణామన్నారు. చిత్తూరు నగరంతో పాటు, పరిసర గ్రామాల ప్రజలు తక్కువ అద్దెలకు తమకు అందుబాటులో ఉన్న ఇలాంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ ఆముద, ఇరువారం కార్పొరేటర్ అశోక్, డిఐ మాక్స్ థియేటర్, పార్టీ జోన్స్ అధినేతలు పిఎస్ దివ్య, బి సురేంద్ర, బి హరికృష్ణ, ఎస్జి విజయలక్ష్మి, పిఎస్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీస్ఎడబ్ల్యూహెచ్ యు కార్యవర్గం ఎంపిక





**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఏపీ ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్టియు అనుబంధం) తిరుపతి ప్రాజెక్ట్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో కమిటీ అధ్య క్షురాలిగా సుజాత, కార్యదర్శిగా నాగ రత్న, కోశాధికారిగా నిర్మల, ఉపాధ్య క్షులుగా విమల, శశికళ, సంగీత, కే. సుజాత (గిరిపురం), సహాయ కార్యదర్శిగా కళావతి (ఆటోనగర్) యాస్మిన్ హేమ, రామలక్ష్మి ఎన్నికయ్యారు. నూతన కమిటీ అంగన్వాడి వర్కర్లు హెల్పర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ పిలుపునిచ్చారు.

## ఎస్వీయూలో బి. ఫార్మసీ కోర్స్ నందు స్పాట్ అడ్మిషన్స్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయములో బి. ఫార్మసీ కోర్సులో చేరదలచిన వారికి స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించనున్నట్లు ఎస్వియు రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రవేశ ప్రక్రియ కొరకు ఈ.ఏ.పి – సెట్ – 2024 లో అర్హత సాధించి ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత, కేవలం ఇంటర్మీడియట్ (ఎంపీసీ, బైపీసీ) చదివిన వారికి చివరి ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ డి ఓ ఏ డైరెక్టర్ ఆచార్య ఊకా రమేష్ బాబు తెలిపారు. ఈ కోర్స్ చేరదలచిన విద్యార్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో 05.02.2025 బుధవారం ఉదయం 10 గంటలకు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ నందు హాజరుకావాలనీ, అదేవిధంగా ఈ అడ్మిషన్ల లో ప్రవేశం పొందిన వారికి ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యము ఉండదనీ డైరెక్టర్ తెలిపారు.

## యానాది సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి కలెక్టర్ ఆఫీస్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లుని రాష్ట్రయానాది మహా కూటమి సంఘం నాయకులు. ఎం సుబ్బయ్య. రిటైర్డ్ ఆర్డీవో జి. సరస్వతమ్మ ఏ కళావతి. సీనయ్య. వేదవతి లక్ష్మమ్మ సురేంద్ర తదితరులు కలిశారు. తిరుపతి జిల్లాలో యానాది సమస్యలు పరిష్కరించాలని కోరారు. యానాదలకు ఇంటి స్థలాలు భూ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## శ్రీకొండమల్లీశ్వరస్వామికి పాలాభిషేకం



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీశ్వర స్వామికి పాలాభిషేకం జరిగింది.సోమవారం కొండమల్లేశ్వర శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## ప్రైవేటు విద్యాసంస్థల అభివృద్ధికి కృషి-నారా లోకేష్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రైవేటు విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు వెదురుకుప్పం మండలం దేవళంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ తెలిపారు. మంత్రి నారా లోకేష్‌ను సోమవారం విజయవాడలో గుణశేఖర్ కలిసి ప్రైవేటు విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి మంత్రి లోకేష్ కు వివరించారు. స్పందించిన మంత్రి లోకేష్ ప్రైవేట్ విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

## 36 ఏళ్ల స్నేహబంధం ఒక్కటైన వేళ

– ఆప్యాయత – అనుబంధాలను పంచుకున్న పూర్వ విద్యార్థులు



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** గత 36 సంవత్సరాల క్రితం ఒకే చోట ఉపాధ్యాయ విద్యను అభ్యసించి అందులో 95 శాతం మంది ఉపాధ్యాయులై ఎన్నో వేలమంది విద్యార్థులకు విద్యాభ్యాసం నేర్పిన గురువులు ఆప్యాయత – అనుబంధాల మధ్య ఒకటైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కర్ణాటక రాష్ట్రం లోని ములభాగల్ రామప్రియ టీచర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నందు 1988–1990 రెండేళ్ల కాలం శిక్షణ పొందిన విద్యార్థులు 36 సంవత్సరాల తరువాత తిరుపతిలో కలు సుకున్నారు. నాటి విద్యార్థుల్లో ఒకరైన భీమినేని మునికృష్ణ నాయుడు తిరుపతిలోని నగర పాలక ప్రాథమిక పాఠశాల,పట్నూలు వీధి నందు ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఆయన నేతృత్వంలో సోమవారం స్థానిక న్యూ బాలాజీ కాలని నందుగల మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ ఫంక్షనల్ హాల్ వేదికగా గెట్ టుగెథర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలు, ప్రకాశం, నెల్లూరు, రాష్ట్రం నలుమూలలనుండి నాటి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి నాటి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి,అధ్యాపకులు చెంగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సర్తాజ్, రాజశేఖర్, రమణారెడ్డిలు హాజరైనారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన రామప్రియా ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలో శిక్షణ పొందిన వారిలో 95 శాతం మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించాయని తెలిపారు. అనంతరం అతిధులను, నాటి విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన 9 మందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గత మూడు నెలలుగా కృషి చేసిన మునికృష్ణ నాయుడు, అంజనీకుమార్,మేరీ,నాగరాజు, రెడ్డిశేఖర్, రామామూర్తిలను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు మంజునాథ్, బద్రీనాథ్, రత్నరాజమ్మ, అనురాధ, నాగరాణి, గీత, ఉష, జ్యోతిలక్ష్మి, త్రిపుర ఉష, రమేష్,సాయి, ప్రభాకర్, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మోడల్ పేపర్ పుస్తకం పంపిణీ



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** మబ్బు సూర్య నారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్‌లో పాస్ అవ్వాలన్న ఉద్దేశంతో, ఎస్ఎస్‌సి మోడల్ పరీక్ష పుస్తకమును దాదాపుగా 109 మంది విద్యార్థులకు ఉచితముగా డివై డిఈఓ బాలాజీ, ఎంఈఓ 2 భాస్కర్ నాయక్, మబ్బు సూర్యనారా యణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మబ్బు సూర్య నారాయణరెడ్డి, విశ్వం స్కూల్స్ అధినేత విశ్వనాథరెడ్డి సోమవారం ఎంజీఎం స్కూల్లో విద్యార్థులకు అందజేశారు. ముఖ్యఅథులు మాట్లాడుతూ మబ్బు సూర్యనారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారని, ఉచితంగా విద్యార్థులకు పుస్తకాలు అందజేయడంతో మంచి మార్కులు సాధించవచ్చున్నారు.

## గత ప్రభుత్వం గుంతల మయం నేడు రోడ్డు మయం




**నగరి, మేజర్‌న్యూస్:** నాడు గుంతలమ యంగా ఉన్న రోడ్డుకు నేడు మరమ్మత్తులు చేపట్టిన కూటమి ప్రభుత్వం నింద్ర–పన్నూరు సబ్ స్టేషన్ కు వెళ్లే రోడ్డు ఒగ్రూరు వద్ద గుంతలు ఏర్పడి రాకపోకలుకు ప్రజలు ఇబ్బందులు పడేవారు. గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రోడ్లు మరమ్మత్తులు చేపట్టలేదు కాస్త తట్ట మట్టి కూడా పోయలేదు. ప్రజల కష్టాలు పట్టించుకోలేదు. నేడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడం నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చొరవ తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారు. దంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రామకృష్ణారెడ్డి కళా సేవ చిరస్మరణీయం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జానపద కళాకారుడు, పండరి భజన, చెక్కభజన,కోలాటం గురువు ఎన్.రామకృష్ణా రెడ్డి కళా సేవ చిరస్మరణీయమని దూరదర్శన్ పూర్వ కార్యనిర్వహణాధికారి డాక్టర్ ఓలేటి పార్వతీశం కొనియాడారు. మండలంలోని మొండి వెంగనపల్లి గ్రామానికి చెందిన జానపద కళాకారుడు, జానపద గురువుగా ప్రసిద్ధుడైన ఎన్ రామ కృష్ణారెడ్డికి హార్దిక సన్మాన కార్యక్రమం జరిగింది. సుమారు 20 కి పైగా కళాబృందాలను తయారుచేసి అనేక ప్రాంతాలలో ప్రదర్శనలు ఇప్పిస్తున్నారని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే బ్రహ్మోత్సవాలలో కూడా వీరి కళాబృందాలు పాల్గొంటున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, లలిత కళాభిరామ పింఛము సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదు రవీంద్ర భారతిలోని మినీ ఆడిటోరియంలో జరిగిన 20వ వార్షిక పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. ఈ సంస్థలు ఉభయ తెలుగు రాష్ట్రాలలో కళకు సేవ చేసిన కళాకారులను గుర్తించి ప్రతి సంవత్సరం పురస్కార ప్రదానోత్సవం హార్దిక సన్మానం చేస్తాయి. ఈ సంవత్సరం చిత్తూరు జల్లా నుండి రామకృష్ణా రెడ్డికి అవకాశం దక్కడం చాలా సంతోషంగా ఉందని యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం కడప జిల్లా అధ్యక్షులు ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ద్రావిడ విశ్వవిద్యాలయ పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ,కేంద్రీయ విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ జి పి డి క్రిష్టీ తదితరులు రామకృష్ణారెడ్డి సేవలను కొనియాడారు.

## ఘనంగా వసంత పంచమి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని దేవలంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు జరుపుకున్నారు. నూతన విద్యార్థులకు వేద పండితులచే అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సోక్రటీస్ హై స్కూల్ చైర్మన్ అనిత, వైస్ చైర్మన్ హరీష్, కరస్పాండెంట్ గుణశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరి రోడ్డు ప్రమాదం ఘటన బాధాకరం

**- ప్రమాద ఘటన పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్**



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి-రామాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం పట్ల నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన పై ఆరా తీశారు.మృతులు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఘటనపై వైద్యులతో మాట్లాడి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. నగరి నియోజకవర్గం వడమాలపేట మండలం సీతారామాపురంకు చెందిన పార్థసారధి నాయుడు, రాజేంద్ర నాయుడు, తిరుపతికి చెందిన మణిగండ, తమిళనాడుకు చెందిన చిన్నమలై మరో గుర్తుతెలియని వ్యక్తిల మరణం పట్ల సంతాపం ప్రకటించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక అభిషేకాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం మాఘ శుద్ధ సప్తమి రోజున రథ సప్తమి రోజు సూర్య భగవానుడు భక్తులకు దర్శనం ఇస్తాడు అని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవో టీ బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం రుద్ర పాదాల దగ్గర గల శ్రీ ఛాయా ఉషాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి ఉదయం 6.00 గంటలకు కలశం ఉంచి స్వామి వారికి సంకల్పం చేసి ప్రత్యేకంగా అభిషేకం ధూప దీప నైవేద్యాలు సమర్పించడం జరుగుతుంది. శ్రీ స్వామి అమ్మవార్ల రెండవ కాలం అభిషేకం ముగిసిన పిమ్మట అలంకార మండపం నుండి ఉదయం 8.30 గంటలకు శ్రీ స్వామివారు సూర్యప్రభ వాహనంపై, శ్రీ అమ్మవారు చప్పరం వాహనంపై నాలుగు మాడ వీధుల్లో గ్రామోత్సవం వెళ్లి భక్తులకు దర్శనం ఇచ్చి తిరిగి అలంకార మండపంకు చేరుకుంటారని తెలిపారు.

## వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులుగా గడదేశి వెంకటరమణ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని, బొమ్మలకుంటకు చెందిన గడదేశి వెంకటరమణ చిత్తూరు జిల్లా వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షునిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు నుండి నియామక పత్రం అందుకున్నట్లు తెలిపారు.వాల్మీకి సంఘం చిత్తూరు జిల్లా, అధ్యక్షునిగా గడదేసి వెంకటరమణ ను రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొని గడదేసి వెంకటరమణ ను వాల్మీకి సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షునిగా నియమించి ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు ఉత్తర్వులు జారీచేశారు.తనపై విశ్వాసం ఉంచి తనను జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర నాయకుల ఆదేశాలను పాటిస్తానని, వాల్మీకి సంఘం బలోపేతానికి, వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణకు, వాల్మీకుల విద్య,వైద్యం, ఆర్థిక, సామాజిక,రాజకీయ,సాంస్కృతిక అభ్యున్నతికి కృషి చేస్తానని ఈ సందర్భంగా గడదేశి వెంకటరమణ పేర్కొన్నారు.

## కోదండరాం స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక బౌండ్ వీధిలో వెలసిన హనుమంతు లక్ష్మణ సీత సమేత కోదండరాం స్వామి ఆలయంలో 12వ వార్షికోత్సవ సందర్భంగా ఉదయం ఆలయంలో మూలవర్లకు అభిషేకం, స్వామివారికి సహస్రనామ అర్చన అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకుని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముత్తు మునస్వామి రెడ్డి, ప్రభావత రెడ్డి , ప్రసాద్ రెడ్డి, శ్రీదేవి, కృష్ణవేణి, దేవేంద్రన్ రెడ్డి, లలిత శ్రీధర్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగమ్మ కుంభాభిషేకంలో పాల్గొన్న ఎస్సీవీ దిలీప్ నాయుడు



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: సత్య వేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలం వేలూరులో నిర్మించిన గంగమ్మ ఆలయం కుంభాభిషేకం పూజల్లో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీవీ నాయుడు తనయులు ఎస్సీ వీ దిలీప్ నాయుడు పిచ్చాటూరు మండలం మాజీ జడ్పిటసి సుమాంజలి ఆహ్వానం మేరకు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయం కార్యనిర్వాహుకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదం ఆందజేశారు. ఈ కార్యక్రమంలో రాజానాయుడు, ఢిల్లీ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల గంగమ్మ ప్రతిష్ఠాన పూజలో పాల్గొన్న మాధవరెడ్డి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మంగళం పంచాయతీ కంగా నెల్లూరు గ్రామంలో నల్ల గంగమ్మ ప్రతిష్టాపన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి సోమవారం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వెంకటరమణ కేశవ సల్లవారిపల్లి హరి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడ్కో చైర్మన్ వేముల అజయ్ కుమార్‌కి ఘన స్వాగతం పలికిన వినుత కోటా

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేముల అజయ్ కుమార్ సోమవారం శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ కాలనీ టిడ్కో గృహాలను నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా మునిసిపల్ కమిషనర్ టిడ్కో అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.



అసంపూర్తిగా ఉన్న గృహాలను త్వరలో పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అనంతరం లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని తప్పకుండా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం ముగిసేలోపు ప్రతి లబ్ది దారుడికి అందస్తామని హామీ ఇచ్చారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో ప్రతి ఒక్క లబ్దిదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేముల అజయ్ కుమార్‌కి శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ సర్కిల్ వద్ద జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా. నాయకులు ఘన స్వాగతం పలికి, అక్కడి నుండి రాజీవ్ నగర్ కాలనీ లోని గృహాల వద్ద బారీ ర్యాలీ గా వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు , నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బీసీ



కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న స్వయం ఉపాధి సబ్సిడీ రుణముల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెదురుకుప్పం ఎంపీడీవో అమర్నాథ్ తెలిపారు. దరఖాస్తు చేసుకోదలచిన వ్యక్తులుదరఖాస్తులు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. దరఖాస్తులు అప్లై చేయడానికి ఫిబ్రవరి 7వ తేదీ చివరి తేదీ అని చెప్పారు. వెదురుకుప్పం మండలం నకు 68 యూనిట్లు మంజూరయ్యాయని ఎంపీడీవో తెలిపారు. కాపు కార్పొరేషన్ కు దరఖాస్తులు చేయదలుచుకున్న వ్యక్తులు 21 నుండి 50 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. మిగిలిన అన్ని కార్పొరేషన్ కొరకు 21 నుండి 60 సంవత్సరాల లోపు ఉండాలని, అప్లై చేయుటకు కమ్యూనిటీ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్కు అవసరమని తెలియజేశారు. మండల్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు జరిపి అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు చేసుకోదలచిన అభ్యర్థులు ఏపీవో బిఎం ఎంఎస్ ఆన్లైన్ వెబ్ పోస్టల్ ద్వారా అప్లై చేసుకోవాలని గుర్తు చేశారు.

## వైకాపా స్టూడెంట్స్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షురాలుగా పూజిత రెడ్డి



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** పుంగ నూరు నియోజకవర్గ వైకాపా జి. పూజిత రెడ్డి నియోజకవర్గ అధ్యక్షు రాలుగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వు లు జారీ చేసింది. రొంపిచెర్ల మండలం, పెద్దమల్లెల గ్రామపంచాయతీ చెందిన జి.పూజిత రెడ్డి గత ప్రభుత్వంలో విద్యార్థులకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించడంలో విశేష కృషి చేశారు. దీంతో స్టూడెంట్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షురాలుగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా పూజిత రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి స్టూడెంట్ వింగ్ విభాగానికి నియోజకవర్గ అధ్యక్షురాలుగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## టాటా ఏసీ వాహనం బోల్తా ఒకరు మృతి

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** టాటా ఏసీ అదుపుతప్పి బోల్తా పడి ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక కథనం మేరకు ఎస్ఆర్ పురం మండలం మెదవాడ పంచాయతీ మెదవాడ కాలనీ వద్ద టాటా ఏసీ వాహనం చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారిపై టైరు పేలి అదుపుతప్పి బోల్తా పడి పాత పాలెం గ్రామానికి చెందిన డ్రైవర్ వెంకటేష్ అక్కడక్కడ మృతి చెందారు. పాతపాలెం గ్రామానికి చెందిన గ్రామస్తులు ఏట్టేరి గ్రామానికి టాటా ఏసీ వాహనంలో వెళ్తుండగా మార్గం మద్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఏడు మందికి గాయాలు అయినట్లు సమాచారం గాయపడిన వారిని ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్యానికి తరలించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అంగవైకల్యం పింఛన్లు తనిఖీ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో అంగవికలాంగులకు సంబంధించిన సామాజిక భద్రత పింఛన్ల తనిఖీ ప్రారంభమయ్యాయి. అనర్హులు కూడా అంగవికలాంగుల పింఛన్ సొమ్ము అందుతున్నట్టు ఆరోపణలు రావడంతో దీనిపై ప్రభుత్వం పరిశీలన చేపట్టింది.ఇందులో భాగంగానే ఇప్పటికే పెరాలసిస్,డయాలసిస్కు సంబంధించిన పింఛన్లు తనిఖీ చేశారు.ఈ క్రమంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీడీవో చంద్రశేఖర్,వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్ పర్యవేక్షణలో శ్రీకాళహస్తి వైద్యులు జయగోపాల్ పింఛన్ల తనిఖీ చేపట్టారు.లబ్ధిదారుల అంగవైకల్యం పరిశీలించడంతోపాటు గతంలో జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లను పరిశీలించడం జరుగుతుంది. అంగవైకల్యానికి సంబంధించి కాళ్ళు,చేతులు కదులుతున్నాయా? నడవగలుగుతున్నారా? నరాల బలహీనత తదితర ఆరోగ్యపర అంశాలను వైద్యులు జయగోపాల్ స్వయంగా వికలాంగులను పరిశీలించి సంబంధించిన ధ్రువీకరణ పత్రంలో నమోదు చేస్తున్నారు.కాగా మండలంలో 330 మంది అంగవికలాంగులకు ప్రభుత్వం పింఛన్ల సొమ్ము మంజూరు చేస్తున్నది. వీటి సంబంధించి ప్రతిరోజు 50 మంది అంగవికలాంగులను వైద్యులు శారీరిక పరిశీలన జరిపి వైకల్యంపై నమోదు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత,డిజిటల్ అసిస్టెంట్ మొరాజీ సాయి, పలువురు అంగవికలాంగులు పాల్గొన్నారు.



## ఏపీ కురుబ, కురుమ,కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా జబ్బాల శ్రీనివాసులు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** జనవరి 23వ తేదీ జరిగిన సర్వసభ్య సమావేశంలో తనను ముచ్చటగా మూడోసారి ఏపీ కురుబ, కురుమ కురవ సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు తెలిపారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కె. నాగేశ్వర, కే.రెడ్డి కుమార్, కె.మద్దిలేటి, కె.వి.చలపతి, కుప్పం సంతోష్, కార్యదర్శులుగా వి. వెంకటరమణ, కె.సీతారామయ్య,బి. బీరయ్య, కృష్ణ గౌడ, రామాంజనేయుడు, రెడ్డన్న, పోతన్న, గుంటూరు పరమేష్, కోశాధికారిగా విట్టల్ గౌడ్, అధికార ప్రతినిధిగా నంజుండప్ప, ప్రచార కార్యదర్శిగా దుర్గాప్రసాద్, కార్యనిర్వహక కార్యదర్శులుగా కన్నెకల్ బాబు, రఘు రాముడు, గోవిందరావు, హరినాథ్, రాష్ట్ర యువత అధ్యక్షుడిగా కాటమయ్య,జిల్లా మహిళా అధ్యక్షులుగా జే.కళావతి, లలిత, లత, లక్ష్మీదేవి, కుమారి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఎం.లక్ష్మీదేవి, మహిళా కార్యదర్శిగా పద్మావతి, కార్యవర్గ సభ్యులుగా 12 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు. అనంతరం నూతన అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులను జిల్లా కమిటీ అలాగే సంఘం సభ్యులు గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నంజుండప్ప,జిల్లా అధ్యక్షుడు మంగిరి రెడ్డప్ప,ఉపాధ్యక్షుడు మన్నెం రఘురాం,రాష్ట్ర యువత అధ్యక్షుడు గుండ్లూరు శ్రీనివాసులు,జిల్లా యువత అధ్యక్షుడు మల్లయ్య,నగర అధ్యక్షుడు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ అభ్యర్థులకు ఆన్‌లైన్ ద్వారా ప్రాక్టికల్ పరీక్షలు

**జిల్లాలో జనరల్ అభ్యర్థులకు124, ఒకేషనల్ అభ్యర్థులకు 23 పరీక్ష కేంద్రాలు**

**ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 5 నుండి 20 వరకు**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 5 నుండి 20 తేది వరకు నిర్వహించనున్న జనరల్ / వొకేషనల్ ఇంటర్మీడియట్ అభ్యర్థులకు ఆన్లైన్ ద్వారా ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై డీఆర్ఓ నరసింహులు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్.కుమార్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ (జనరల్ )మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 5 నుండి 20 తేది వరకు జరగనున్నాయని ఈ పరీక్షల నిర్వహణ పగడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు రెండు షిఫ్ట్ లో ప్రాక్టికల్స్ జరుగుతాయని తెలిపారు. మొదటి షిఫ్ట్ ఉదయం 9 గంటల నుండి మధ్యహ్నం12 గంటల వరకు, రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రాక్టికల్స్ జరుగునున్నయని తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ జనరల్ 24927 మంది విద్యార్థులు 124 పరీక్ష కేంద్రాలు, ఒకేషనల్ 2355 మంది అభ్యర్థులకు 23 పరీక్ష కేంద్రాలలో ప్రాక్టికల్స్ నిర్వహణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఉదయం 8.45 గంటలకు పరీక్షకేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించే గదుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పరీక్ష కేంద్రాలకు రవాణా శాఖ వారిచే రైల్వే, బస్ స్టేషన్‌ల నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడమైనది. పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, గదులు, తాగునీరు, లైటింగ్ తదితర మౌలిక వసతులు కల్పించాలని రవాణాశాఖ అధికారులు, ఆరోగ్యశాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు దృషి పెట్టాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పుత్తూరు రఘుపతి, చంద్రగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి, పుత్తూరు బాలుర ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల రెడ్డి, చంద్రగిరి బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ రవి, విద్యుత్ శాఖ ఈఈ వాసవీలత, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామ చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 13 కేజీల గంజాయి స్వాధీనం

**పాకాల, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల రైల్వే స్టేషన్'లో 13 కేజీలు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం సీఐ సుదర్శన్ ప్రసాద్ మీడియాతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ నెల్లూరుకు చెందిన విష్ణు మోహన్ రెడ్డి, తమిళనాడుకు చెందిన పాండియన్లు ఇద్దరు కలిసి విజయవాడ నుంచి మదురైకి గంజాయి తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బంది సబ్ ఇన్స్పెక్టర్ ఎం.యన్. సంజీవ రాయుడు, పోలీస్ సిబ్బందితో కలిసి పాకాల రైల్వే సషన్లో అరెస్ట్ చేశామని చెప్పారు. వారి వద్ద నుంచి 13 కేజీల గంజాయితో పాటు రెండు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని రిమాండు నిమిత్తం పాకాల కోర్టుకు పంపడమైనదన్నారు.



# నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**తడ, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజక వర్గంలోని సమస్యలను పరిష్కరించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సోమవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధాన సమస్యలైన తడ మండలంలోని రాష్ట్ర ముఖద్వారం(ఆర్చి), నాయుడుపేటలోని ఈద్గాను నిర్మించాలని, ఆటోనగర్ ఏర్పాటు చేయాలని, సూళ్లూరుపేట పట్టణంలోని వట్రపాలెం సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని నియోజవర్గంలోని పలు సిసి రోడ్లు పూర్తి చేయాలని వివరించారు. దీంతో జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరగా దిగిన పూర్తి అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో యువ నాయకులు నెలవల రాజేష్, నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మెన్ 786 రఫీ, బొమ్మన పళని, సెల్వం, సుదర్శన్, డా.అంకయ్య, కళానిధి, మునీంద్రయ్య, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా

**నిన్న జరగాల్సిన తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రత్యేక సమావేశం వాయిదా నేపథ్యంలో అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు**

**ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు 144 సెక్షన్ అమలు**

**కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఖాళీగా ఉన్న డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రత్యేక సమావేశం నిబంధనల మేరకు కోరం లేక పోవడం వలన నేటి సోమవారం వాయిదా పడిన నేపథ్యంలో తిరుపతి పట్టణంలో 144 సెక్షన్ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అమలులో ఉంటుందని కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. అలాగే శాంతి భద్రతల పరిరక్షణ దిశగా అదనపు బలగాలతో సుమారు 250 మందితో బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తిరుపతి కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



# శ్రీవారి ఆలయంలో తొలిసారి వార్షిక విశేష పూజ

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి ఆలయంలో తొలిసారిగా వార్షిక విశేషపూజను సోమవారం వసంతపంచమి పర్వదినం సందర్భంగా వైభవంగా నిర్వహించారు. గతంలో శ్రీవారి ఆలయంలో ప్రతి సోమవారం వారపు సేవగా విశేషపూజను నిర్వహించేవారు. శ్రీవారి ఉత్సవమూర్తుల అరుగుదలను అరికట్టి భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఏడాదికోసారి మాత్రమే అభిషేకం నిర్వహించాలనే జీయంగార్లు, అర్చకులు, ఆగమ పండితుల సూచన మేరకు వసంతోత్సవం, సహస్ర కలశాభిశేకం, విషేశపూజను ఏడాదికోసారి నిర్వహించాలని గత టీటీడీ బోర్డు నిర్ణయించింది. ఇకపై ప్రతి ఏడాది వసంత పంచమి పర్వదినాన వార్షిక విశేషపూజను సర్కార్ (ఏకాంతం)గా టీటీడీ నిర్వహించనుంది. ఈ మేరకు తొలిసారిగా వార్షిక విశేషపూజను వసంత పంచమి సందర్భంగా శ్రీవారి ఆలయంలోని కళ్యాణ మండపంలో సోమవారం వైభవం నిర్వహించారు. ముందుగా అర్చకులు శ్రీదేవి,భూదేవి సమేత మలయప్పస్వామిని వేంచేపు చేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. చతుర్దశ కలశావాహనం గావించి పుణ్యహవచనం, వివిధ క్రతువులను నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతితో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.





జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## ఘనంగా యుగంధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వరదయ్యపాలెం మేజర్ న్యూస్:** వరదయ్యపాలెం మండల అధ్యక్షులు అందరి వాడు తెలుగు దేశం పార్టీ నాయుకుడు యుగంధర్ రెడ్డి 47 వ జన్మ దిన్నాన్ని పురస్కరించుకొని సోమవారం సూళ్లూరుపేట పట్టణంలో వెలసి ఉన్న శ్రీ చెంగాళ్ళమ్మ పరిమేశ్వ రి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వరదయ్యపాళెంలో ఆయన స్వగ్రామంలో ఆయనకు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా జన్మ దిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం శాలవాలతో పూలమాలలతో ఘనం గా సన్మానించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఓపెన్ డే




**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారము "ఓపెన్ డే" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భముగా కార్వేటి నగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అందరూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అన్ని విభాగాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హంగులు ఉన్నాయని, నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్నారని, ఎన్ఎస్ఎస్ విభాగము, లైబ్రరీ , వ్యాయామ శాఖ, ఉచిత ఇంటర్నెట్ సౌకర్యంతో కూడిన కంప్యూటర్లు, స్మార్ట్ బోర్డులు, విశాలమైన తరగతి గదులు చదువుతోపాటు ఉద్యోగ సాధనకు అవసరమైన మెలుకువలు కల్పించే జే కే సి విభాగము ఉన్నాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాలసుబ్రమణ్యం ఆచారి, ధనంజయ రెడ్డి, సి ఎన్ లత, కార్తీక్, బాబు, సరిత, భార్గవి, ఈశ్వర రెడ్డి తదితరులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నెల్లూరులో జరిగే సి.పి.ఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** నెల్లూరులో జరిగేటటువంటి 27వ రాష్ట్ర మహాసభలు ముగింపు రోజు సందర్భంగా సోమవారం ప్రదర్శనకు మరియు బహిరంగ సభకు జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణ కార్యదర్శి జోగి.శివకుమార్ మాట్లాడుతూ సి.పి.ఎం పార్టీ విశిష్టతను కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. ప్రదర్శనకు బహిరంగ సభకు గాను అన్ని సంఘాల నుండి కార్యకర్తలు 100 మంది పైగా స్థానిక సి.పి.ఎం పార్టీ కార్యాలయం నుండి ప్రదర్శనగా సభకు తరలి వెళ్లారు. ఈరోజు నెల్లూరులో నాలుగు గంటలకు వి.ఆర్.సి గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు ప్రజలు,అభిమానులు, సానుభూతిపరులు, పాల్గొని బహిరంగ సభను, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.వి రమణయ్య, ఎస్.సురేష్ అడపాల ప్రసాద్,ఎం.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




# చైల్డ్ హెల్ప్ డెస్క్ కోసం స్థలం కేటాయించండి

## -డిపిటీఓను కోరిన వసంత బాయి

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి సెంట్రల్ బస్ స్టేషన్ నందు చైల్డ్ హెల్ప్ డెస్క్ కోసం స్థలాన్ని కేటాయించాలని ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) జి.నరసింహులను శిశు సంక్షేమ,సాధికారత అధికారిణి ఎస్.వసంత బాయి కోరారు.ఈ మేరకు సోమవారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో డిపిటిఓ ను కలిసి ఆమె వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆదేశాల ప్రకారం..ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఇంటి నుంచి పారిపోయిన,తప్పిపోయిన,భిక్షాటన చేస్తున్న అలాగే రక్షణ,సంరక్షణ అవసరమైన పిల్లల కోసం ఈ చైల్డ్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేస్తున్నామని డిపిటిఓకు ఆమె వివరించారు.దీనికోసం తమ సిబ్బంది పనిచేస్తారని ఆమె తెలిపారు.కార్యక్రమంలో జిల్లా బాలల



సంరక్షణ అధికారి వి.శివకుమార్ కౌన్సిలర్ కల్పన పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు



మండల పరిధిలోని విందూరు, రామలింగ పురం కండ్రిగలో సీపీఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు లేని పేదల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి శశి కుమార్ మాట్లాడుతూ ఇంటి స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామన్నా హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల10 వ తేదిన ఇంటి స్థలాలు లేని పేదల తో కలిసి గ్రామ సచివాలయం పట్టణ వార్డు సచివాలయాలల్లో దరఖాస్తులను అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా, ఏ. ఐ.టి.యు. సి నియోజక వర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య , వెంకటయ్య, రాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు, వేల గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఈనెల 7వ తేదీన ఎస్సీ రిజర్వేషన్ కోసం"మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి"వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే లక్ష డప్పులు,వేల గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు డాక్టర్ మున్నంగి నాగరాజు జిల్లాలోని మాదిగలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఏడో తేదీ చలో హైదరాబాద్ పేరుతో జరిగే కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..23 ఏళ్ల క్రితం ఎస్సీ వర్గీకరణ చేపట్టిందే ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని,ఇప్పుడు కూడా ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణ కోసం ఏకసభ్య కమిషన్ వేయడం జరిగిందన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా అక్కడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు.దీనికోసం 30 ఏళ్లకు పైగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక



అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు. మాదిగ అలాగే మాదిగ ఉప కులాల అభివృద్ధి కోసం వర్గీకరణ జరిగి తీరాలని,దీని సాధన కోసం హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వేల గొంతుకుల కార్యక్రమానికి జిల్లాలోని మాదిగ సోదరులందరూ హాజరై తమ గొంతుకులను వినిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పులిగుంట్ల గోపి మాదిగ, వేలూరు రాజేంద్ర, రవి, సంగీతం రామ్మూర్తి, లక్ష్మయ్య, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడుకు వెళ్లి పెన్షన్ అందజేత

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు నిరుపేదలకు వరంలా పరిణమించాయి. దీంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చోటు చేసుకుంటోంది. ప్రతి మాసం ఒకటవ తేదీనే టంచన్ గా పింఛన్ అందుతుండడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొందరు పేషెంట్లకు ఇచ్చే పెన్షన్ వారికి అన్ని విధాల సాయంగా ఉంటొంది. ఆమందురు గ్రామపంచాయతీ బాలకృష్ణ పురం గ్రామానికి చెందిన కోదండం ప్రకాశంకు పెన్షన్ ప్రతి మాసం 15,000 రూపాయలు ప్రభుత్వం అందిస్తోంది. ప్రస్తుతం ఆయన చెన్నై నగరానికి కాట్పాడికి మధ్య ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో అనారోగ్యం చేత చికిత్స పొందుతున్నారు. ఒకటవ తేదీ పెన్షన్ ఆయన కుటుంబానికి అండగా ఉంటుంది అని గ్రామస్తులు ఎంపీడీవో డా.సౌభాగ్యం ,సర్పంచ్ బొడుగు బాల గురునాథం యాదవ్ కు, పంచాయతీ కార్యదర్శి టి సుధాకర్ ల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధికారులు స్పందించి పెన్షన్ దారునికి పెన్షన్ సొమ్ము ఆసరాగా ఉంటుందని తమిళం తెలిసిన కందాడు సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ తంబ వెంకటేష్ సహకారంతో ఆమందూరు వెల్ఫేర్ అసిస్టెంట్ సూరప రాజు ఆనంద్ తమిళనాడుకు వెళ్లి ఆసుపత్రిలో కోదండంగారి ప్రకాశంకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశం కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

